SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్టేస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (SAMB-II), హైదరాబాద్

అధీకృత అధికారి వివరాలు:
పేరు: శ్రీ రవి శంకర్ ప్రసాద్
అసిస్టెంట్ జనరల్ మేనేజర్
ఇ-మెయిల్ ఐడి : sbi.18359@sbi.co.in, సెల్ నం. 9867969417.

బ్రాంచ్ చిరునామా :
1వ అంతస్తు, డి.నం. 3-4-1013/A, 1వ అంతస్తు, CAC, TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్.
ఇ-మెయిల్ ఐడి : sbi.18359@sbi.co.in

అనుబంధం-IV A (రూల్ 8 (6) & 9 (1) నిబంధన చూడండి)

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) & 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. **M/s.** సర్వో మ్యాక్స్ ఇండియా లిమిటెడ్ (ప్రస్తుతం **M/s.** సర్వో మ్యాక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌గా పిలువబడుతోంది), హామీదారులు: 1) శ్రీ అవసరాల వెంకటేశ్వర రావు తండ్రి శ్రీ అవసరాల మోహన్ రావు, ఫ్లాట్ నం. 201, శ్రీ వీరాంజనేయ రెసిడెన్సీ, వర్టెక్స్ పెరల్ బిల్డింగ్స్ వెనుక, శ్రీనివాస నగర్ కాలనీ, రాధికా, ECIL, హైదరాబాద్ - 500062. 2) శ్రీమతి అవసరాల లక్ష్మీ అనురాధ, భర్త శ్రీ అవసరాల వెంకటేశ్వర రావు, ఫ్లాట్ నం. 201, శ్రీ వీరాంజనేయ రెసిడెన్సీ, వర్టెక్స్ పెరల్ బిల్డింగ్స్ వెనుక, శ్రీనివాస నగర్ కాలనీ, రాధికా, ECIL, హైదరాబాద్ - 500062. 3) శ్రీ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తండ్రి శ్రీ పోరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఇ.నం. 1-6-44/14, ప్లాట్ నం. 14, అణుపురం కాలనీ, A.S. రావు నగర్, ECIL, హైదరాబాద్-500062 వారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి 22.02.2024 నాటికి **రూ. 957,89,68,472/- (తొమ్మిది వందల యాభై ఏడు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల నాలుగు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) +** ఆ ఆరువాత చేసిన రికవరీలు తగ్గించుకుని వర్తించని వడ్డీ + చార్జీలు+అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥ వాటితో రాబట్టుకొనుటకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది వుంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" 16.03.2024**న విక్రయించబడుతుందని ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)కు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

ఆస్తి నం.1 : సబ్-రిజిస్ట్రార్, సంజీవరెడ్డి నగర్ కార్యాలయం వద్ద నమోదైన **డాక్యుమెంట్ నం.** 622/2011, **తేది: 20.04.2011** ప్రకారం **శ్రీ ఎ.వెంకటేశ్వర రావు** పేరున ఉన్న, హైదరాబాద్, అమీర్‌పేట్ వద్దగల మున్సిపల్ నం. 6-3-853/6-3-854 & 6-3-854/A, **"మెరిడియన్ ప్లాజా"**,నాలుగవ అంతస్తులో 3346.00 చ.అడుగుల బిల్టప్ ఏరియా మరియు 88.64 చ.గజాల విస్తీర్ణపు భూమి అవిభాజ్యవాటాతో యూనిట్ నం. 4-A, 4-B, 4-C & 4-D గల వాణిజ్య ఆవరణలు కలిగిన ఆస్తి యావత్తూ **మరియు సరిహద్దులు: మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం:** లాల్ బంగ్లా, **దక్షిణం:** రోడ్ & పొరుగువారి ఆస్తి, **తూర్పు:** పొరుగువారి ఆస్తి, **పశ్చిమం:** అమీర్‌పేట్-గ్రీన్ ల్యాండ్స్ రోడ్.
యూనిట్ నం.4A సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** యూనిట్ నం. 5-B, **పశ్చిమం:** యూనిట్ నం. 4-B.
యూనిట్ నం.4B సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, **దక్షిణం:** యూనిట్ నం.3, **తూర్పు:** యూనిట్ నం. 4-A, **పశ్చిమం:** యూనిట్ నం. 4-C.
యూనిట్ నం.4C సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, **దక్షిణం:** యూనిట్ నం.3, **తూర్పు:** యూనిట్ నం. 4-B, **పశ్చిమం:** యూనిట్ నం. 4-D.
యూనిట్ నం.4D సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, **దక్షిణం:** యూనిట్ నం.3, **తూర్పు:** యూనిట్ నం. 4-C, **పశ్చిమం:** ఖాళీ

రిజర్వు ధర, బయానా మరియు వేలం తేది & సమయం వివరాలు

క్ర. సం.	వేలం వేసే ఆస్తి	వేలం తేది & సమయం	రిజర్వు ధర దీనికంటే తక్కువకు ఆస్తి విక్రయించబడదు (రూ.లలో)	బయానా (రూ.లలో)	బిడ్ పెంపుదల (రూ.లలో)
1	ఆస్తి నం.1	16-03-2024 11:00 A.M to 01:00 PM	రూ. 1,72,00,000/-	రూ. 17,20,000/-	రూ.1,00,000/-

బిడ్ దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి తేది: 15.03.2024న సా. 5.00 గం.వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: ముందస్తు అపాయింట్‌మెంట్‌తో 15.03.2024 వరకు
ఏ పనిరోజునైనా మ. 2.00 గం. నుండి సా. 4.00 గం. మధ్య

తనిఖీ మరియు ఏవేని స్పష్టీకరణల కొరకు కాగోరు బిడ్డర్లు సంప్రదించండి: **అధీకృత అధికారి మరియు అసిస్టెంట్ జనరల్ మేనేజర్, శ్రీ రవి శంకర్ ప్రసాద్, సెల్ నం.: 9867969417 లేదా 8985622824**
గమనిక: ఇ-వేలం తేదికి ముందు పూర్తిగా బకాయిలు చెల్లించనట్లయితే పైన తెలిపిన తేదీన ఆస్తి ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీతలు/హామీదారులకు కూడా ఇది ఒక ప్రకటన.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ **(a) "http://www.sbi.co.in", (b) https://ibapi.in**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయవలెను.

తేది: 22.02.2024 సం/- AGM & అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM బ్రాంచ్ - II, కాచిగూడ, హైదరాబాద్

అధికారులను కస్టడీకి కోరుతూ..

పిటిషన్ దాఖలు చేసిన ఏసీబీ

రూ. 2.10కోట్ల నిధులపై విచారణ

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించి, అవినీతికి పాల్పడిన నలుగురు అధికారులను విచారించేందుకు ఏసీబీ కస్టడీకి అప్పగించాలని కోరుతూ సోమవారం అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. కామారెడ్డి పశువుల ఆస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ధర్మపురి రవి, మేడ్చల్ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్యకే శవసాయి, రంగారెడ్డి జిల్లా గ్రౌండ్‌వాటర్ ఆఫీసర్, అసిస్టెంట్ డైరెక్టర్ పసుల రఘుపతిరెడ్డి, నల్గొండ వయోజన విద్యాధికారి సంగు గణేశ్‌ను 5 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ కోర్టుకు పీపీ వాదనలు వినిపించారు. ప్రధాన నిందితులు సయ్యద్ మొహినుద్దీన్, సయ్యద్ ఇక్రముద్దీన్‌ను అరెస్టు చేసేందుకు పూర్తి సమాచారాన్ని సేకరించాలని, ప్రైవేటు వ్యక్తులుగా, ఏజెంట్లుగా వీరిద్దరి పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వ నిధులు రూ.2.10 కోట్ల ధనం దుర్వినియోగం పట్ల విచారణ చేపట్టనున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి 7న ప్రధాన నిందితుడు సయ్యద్ మొహినుద్దీన్ ఇంట్లో సోదాలు నిర్వహించగా.. గొర్రెల పంపిణీకి సంబంధించిన లబ్ధిదారుల జాబితా పత్రాలు, గొర్రెల క్రయ విక్రయానికి వినియోగించిన నిధులకు సంబంధించిన 90 పత్రాలు, గొర్రెల బీమా సర్టిఫికెట్లకు సంబంధించిన బుక్‌నం.1626, మేడ్చల్- మల్కాజిగిరి పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారికి 16 గొర్రెల యూనిట్లకు గానూ.. జిల్లా కలెక్టర్ 2023 ఆగస్టులో మంజూరు చేసిన 21 లక్షల వినియోగం, లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ పత్రాల సాక్ష్యాధారాలు లభించాయని, వాటన్నింటినీ ఏసీబీ అధికారులు జప్తు చేసినట్టు పిటిషన్‌లో పేర్కొన్నారు. వీటన్నింటిపై అధికారుల వివరణ తీసుకోవాల్సి ఉన్నదన్నారు. ప్రజాధనాన్ని చట్ట వ్యతిరేకంగా, ఉద్దేశపూర్వకంగా నకిలీ బినామీ అకౌంట్లను తయారు చేసిన నలుగురు అధికారులు అవినీతికి పాల్పడినట్టు కోర్టుకు తెలిపారు. జనవరి 1, 2024లో అవినీతి నిరోధక చట్టం 1988 ప్రకారం కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన అధికారులు.. పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించి ఈ కేసుతో సంబంధం ఉన్న ఇతరులను అదుపులోకి తీసుకోనున్నారు. మరిన్ని అరెస్టులు ఉండే అవకాశం ఉంది.

బదిలీలలో తికమక

ముందు చూపులేని ప్రభుత్వం

పట్టుసాధిస్తున్న క్రమంలో అధికారుల మార్పు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): పోలీసు ఉన్నతాధికారుల బదిలీలలో ప్రభుత్వం 'తిక్క శంకరయ్య'లా వ్యవహరిస్తున్నదని పోలీసు వర్గాలలో చర్చించుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత పోలీసు ఉన్నతాధికారులను బదిలీలు చేశారు. అయితే, పార్లమెంట్ ఎన్నికలు మరికొన్ని రోజుల్లోనే ఉన్నా.. నియమ నిబంధనల గూర్చి కనీసం అవగాహన లేకుండా.. ఏ మాత్రం ముందుచూపు లేకుండా ఇష్టానుసారంగా బదిలీ చేశారు. తీరా పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తుండటంతో అధికారులను మారుస్తూ వస్తున్నారు. ఆయా విభాగాలపై పట్టుసాధిస్తున్న క్రమంలో ఒక్కో అధికారిని తమ ఇష్టానుసారంగా మారుస్తుండటంతో డిపార్టుమెంట్‌లో ఏమి జరుగుతుందో పోలీసులకు అర్థంకాని పరిస్థితి నెలకొంది.

- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబును కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతే నియమించింది. ఆయన కమిషనరేట్‌పై పట్టుసాధిస్తున్న క్రమంలోనే బదిలీ చేశారు. గతంలో ఇదే కమిషనరేట్‌లో జాయింట్ సీపీగా పనిచేయడం, తిరిగి అదే కమిషనరేట్‌కు కమిషనర్‌గా వెళ్లడంతో గత పార్లమెంట్ ఎన్నికలకు, ఈ పార్లమెంట్ ఎన్నికలకు మధ్య మూడేండ్ల కంటే ఎక్కువ కాలం పనిచేసినట్లు తేలింది. ఈ సాంకేతిక కారణంతో ఆయనను బదిలీ చేసినట్లు సమాచారం.
- తాజాగా.. హైదరాబాద్ నగర అదనపు పోలీస్ కమిషనర్ ఏవీ. రంగనాథ్‌ను బదిలీ చేశారు. ఆయన స్థానికుడని, అందుకే హైదరాబాదేతర ప్రాంతానికి బదిలీ చేయాలనే నిబంధన మేరకు వరంగల్ ఐజీగా బదిలీ చేసినట్లు సమాచారం. అలాగే, ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్‌ను కూడా బదిలీ చేశారు. నగర పోలీస్ కమిషనరేట్‌కు గుండెకాయలాంటి క్రైమ్, ట్రాఫిక్ విభాగాధిపతులిద్దరినీ బదిలీ చేయడం గమనార్హం. ఈ ఇద్దరు అధికారులు తమ విభాగాలపై పట్టు సాధించారు. సీసీఎస్ ప్రక్షాళనతో పాటు సైబర్‌నేరాల కట్టడికి, దర్యాప్తులో తగిన ప్రణాళికలు రూపొందించి.. సిబ్బందికి రంగనాథ్ దిశా నిర్దేశం చేశారు. అలాగే, నగరంలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా పకడ్బందీగా సిబ్బందిని ట్రాక్‌లోకి తీసుకురావడంలో విశ్వప్రసాద్ ప్రయత్నిస్తూ.. ఫలితాలు రాబడుతున్నారు.
- సెంట్రల్ జోన్ డీసీపీగా పనిచేస్తున్న శరత్ చంద్ర పవార్‌ను నార్కోటిక్ బ్యూరోకు బదిలీ చేశారు. ఈ అధికారిని కూడా హైదరాబాద్ స్థానికతకు సంబంధించిన అంశంలోనే బదిలీ చేశారు. కీలకమైన సెంట్రల్ జోన్‌పై శరత్ చంద్ర పూర్తి పట్టు సాధించారు. ఇంతలోనే ఆయన బదిలీ కావడంతో సిబ్బంది షాక్‌కు గురయ్యారు.
- గతంలో పలువురు ఐపీఎస్, డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులను కూడా బదిలీ చేస్తూ, తిరిగి ఆ బదిలీలను రద్దు చేస్తూ.. మరో చోటకు బదిలీ చేస్తూ.. బదిలీల వ్యవహారాన్ని ఒక కిచిడిలా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

విజేతలను అభినందించిన సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి

అభినందనలు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 26: ఉత్తరప్రదేశ్ లక్నోలోని బాబూ జగ్జీవన్‌రామ్ రైల్వే పోలీస్ అకాడమీలో జరిగిన 67వ ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్-2023 (ఏఐపీడీఎం)లో 2 గోల్డ్, 1 సిల్వర్ మెడల్ సాధించిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ సిబ్బందిని సీపీ అవినాశ్ మహంతి సోమవారం కమిషనరేట్‌లో అభినందించారు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో కార్ హెడ్ క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం.దేవేంద్ర ప్రసాద్ ఫొటోగ్రఫీలో గోల్డ్ మెడల్ సాధించారు. అదే విభాగంలో బాంబ్ డిస్పోజల్ టీమ్‌కు చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ జి.రామకృష్ణారెడ్డి ఏఎస్‌సీ విభాగంలోని గ్రౌండ్ సెర్చ్ తనిఖీ పోటీల్లో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.వి. రమణ సైంటిఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ విభాగంలోని ఐఓ ఫొటోగ్రఫీలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఐపీడీఎం పోటీల్లో ప్రతిభ చూపిన సిబ్బందిని, కోచ్ మల్లేశంను అభినందించడంతో పాటు మరిన్ని పతకాలు సాధించాలని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కమతం ఇంద్రవర్ధన్, బాంబ్ డిస్పోజల్ టీమ్ ఇన్‌చార్జి ఆర్ఐ బి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

TOURS & TRAVELS

★29/02 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥ 10 రో॥; ★16/03 - కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04 - కాశీలో 9 ని॥; ★27/04 - అష్ట వినాయకులు; ★09/05 - భువనేశ్వర్, కోణార్క్, కలకత్తా, గంగాసాగర్, కామాఖ్య; ★11/05 - అదిశైలాష్, ఓం పార్వతీ యాత్ర 10 రో॥; ★20/07 - బద్రి, కేదార్. భాస్కరరావు, 9848486847. NT-311575

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

PLOT FOR SALE

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

PLOT FOR SALE

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో మరియు AIIMS హాస్పిటల్ మధ్య HMDA Plots తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. కొన్ని Plots కలవు. 9704695889, 9505980640. NT-319713

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

LAND FOR SALE

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

HOUSE FOR SALE

★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

WANTED

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319443-All

CHANGE OF NAME

★I, MOHAMMAD CHAND PASHA, S/o. Mohammad Bashu Miya, R/o. 1-6-7, Fathe Nagar, Chaman, Medak. My Father Name are mentioned in Aadhar Card as MOHAMMAD BASHU MIYA (Correct), PAN Card as BASHU MIYA MAHAMMAD (Correct) and SSC memo as BASHEER MIYA (Incorrect). The above mentioned Name are one and belongs to My Father only. NT-319977

CHANGE OF NAME

★I, VEMURI DURGA TRIPURA SUNDARESWAR, R/o. Flat No. 303, SMR Sterling Apts., Malani Colony, New Bowenpally, Secunderabad-500 011, T.S. have Changed My Father Name from NAGESWARARAO to VEMURI NAGESWARARAO for all Record purpose. NT-96711

★I, MYTHILI SRINIVASAN, W/o. Srinivasan N., R/o. Flat No. 242, Mansarovar Heights Phase-I, Bowenpally, Medchal-Malkajgiri District-500 009, T.S. have Changed My Name as MYTHILI APPASWAMY for all Record purpose. NT-96711

★I, K KIRAN KUMAR, S/o. K Ashok, Occ: Business, R/o. H.No. 1-2-332/1/2, Domalaguda, Hyd-500 029. I have Changed My Name K KIRAN KUMAR to KARIKE KIRAN for all Record purpose. NT-311629

LOST

★I, Mrs. MANGA REDDY, W/o. Mohan Reddy, R/o. Plot No. 62, Site II, Type 'A', Film Nagar Co-op. Housing Society, Hakeempet Village, Golconda Mandal, Hyderabad have misplaced My Original Sale Deed Link having Sale Deed No. 4673/1994, Dated 10th November, 1994 at Sub-Registrar, Khairthabad, in the Name of Mrs. K.SARITHA, D/o. K.Chakradhara Rao, Registered by the Film Nagar Co-operative Housing Society Ltd. at Secunderabad Railway Station on 25/02/2024. Finders please Contact: 8886511101 or 9393339594. NT-311592

★I, A NITHESH REDDY, S/o. AK Narayana Reddy, R/o. H.No. 4-192/TS/3, Villa-3, Lane-1, Thirusankalp Villas, Near Crayons School, Nizampet, Medchal-Malkajgiri Dist., Hyd., TS-500 090. I have Lost My Passport No. U7585403, on 21-01-2024, while travelling from home to Nizampet Gram Panchayat Office Via Reddy Avenue. If anyone found, please Contact: 8978899107. NT-319446

★I, Mr. MUSHIKA RAJENDAR, S/o. Mallaiah Mushika, R/o. Plot No. 24, Teacher's Colony, B.N.Reddy Nagar, Hyderabad-500 079, Karmanghat, R.R. Dist., TS. My Original Pasport No. S8563554 was Lost while travelling bike from B.N.Reddy to Z.P.Road. If found, pls. Contact me: 6304085583. NT-319978

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మీ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్	9182777202	అమీర్‌పేట్, మెహిదీపట్నం	9182777126
మల్కాజ్‌గిరి, E.C.I.L.	9182777125	ఉప్పల్, తార్నాక	9182777806
L.B.నగర్, వనస్థలిపురం	9182777209	విద్యానగర్	9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్	9182777204	కూకట్‌పల్లి, బాలానగర్	9182777205

అమ్మాయి ముసుగులో..

అబ్బాయిలకు వల

సోషల్ మీడియా ద్వారా లక్షలు కొల్లగొడుతున్న మోసగాడి అరెస్ట్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): నకిలీ ఐడీలతో ఇన్‌స్టా, ఫేస్‌బుక్, ఎక్స్ తదితర సోషల్ మీడియా ఖాతాలను సృష్టించి.. అమాయక ప్రజలను మోసగిస్తూ లక్షలు దోచుకుంటున్న ఒక ఘరానా మోసగాడిని సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. విశాఖపట్నంకు చెందిన తమ్మారెడ్డి శశాంక్‌రెడ్డి (24) ఉపాధి కోసం నగరానికి వలసొచ్చి జూనియర్ ఆర్టిస్టుగా పనిచేస్తున్నాడు. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో నకిలీ ఐడీలతో సోషల్ మీడియా ఖాతాలను తెరిచాడు. అమాయక యువతీ యువకులకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపుతాడు. అమ్మాయిలకు అబ్బాయిగా లేదా.. అమ్మాయిగాను, యువకులకు ఆమ్మాయిగా ఉన్న ఐడీలతో ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతాడు. అనంతరం వారిని మాయమాటలతో నమ్మించి.. అందినంత దండుకుంటాడు. ఈ క్రమంలోనే నగరానికి చెందిన రవికుమార్‌కు 'మేఘన రఘుపట్రుని' అనే యువతి పేరుతో సోషల్ మీడియా ద్వారా ఫ్రెండ్ రిక్వెస్టు పెట్టాడు. దీనిని అంగీకరించిన రవికుమార్ తరచూ చాట్‌చేస్తూ అతడి మాయమాటలకు ఆకర్షితుడయ్యాడు. అంతేకాకుండా.. వివాహం చేసుకుంటానంటూ మేఘన పేరుతో చాట్ చేసిన నిందితుడు.. రవికుమార్‌ను నమ్మించాడు. ఈ క్రమంలో వివిధ కారణాలు చూపుతూ రవికుమార్ వద్ద నుంచి పేటీఎం, ఫోన్‌పే ద్వారా రూ.1.05లక్షలు దండుకున్నాడు. అయితే, నగరంలోనే ఉంటున్న మేఘన వ్యక్తిగతంగా కలవకపోవడంతో అనుమానం వచ్చిన రవికుమార్ మోసపోయినట్లు భావించి, సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టగా.. మేఘన ముసుగులో ఉన్నది యువతి కాదు.. శశాంక్‌రెడ్డి అని తేలింది. ఈ మేరకు సైబర్‌క్రైమ్ పోలీసులు సోమవారం శశాంక్‌రెడ్డిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అయితే, గతంలో కూడా చైతన్యపురి పోలీసుస్టేషన్ పరిధిలో ఓ బాలికను మోసం చేసిన కేసులో అరెస్టయిన శశాంక్ రెడ్డి.. జైలు శిక్ష అనుభవించాడు. అయినా తీరు మార్చుకోకుండా నకిలీ ఐడీలతో 50 వరకు సోషల్‌మీడియా ఖాతాలు తెరిచి మోసాలకు పాల్పడుతున్నాడు. సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి ఆదేశాల మేరకు సైబర్‌క్రైమ్ డీసీపీ శిల్పవల్లి, ఏసీపీ చంద్రకాంత్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ కె.రవికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే గుర్తుతెలియని వారితో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్న